

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 05 జనవరి 2025 పేజీలు : 04


# జైహనుమాన్ నామస్మరణతో మారుమ్రోగిన అనంత వీధులు

- ఘనంగా 10 వేల మందితో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



హనుమాన్ చాలీసా పారాయణం దృశ్యాలు

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 4 ప్రభాతవార్త**

శ్రీహనుమాన్ చాలీసా పారాయణ ప్రచార సమితి, శ్రీపవనసుత యువజన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో 10 వేల మంది భక్తులతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎల్‌వి గంగాధరశాస్త్రి మాట్లాడుతూ యువతలో భక్తిబావాన్ని పెంపొందించే దిశగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాన్ని నిర్వహిం చడం అభినందనీయ మన్నారు. రామాయణం, భాగవతం, భగవద్గీత వంటి గొప్ప గ్రంథాలు ఉత్తమ మానవజీవనం గురించి చెబుతాయ న్నారు. ప్రస్తుతం తీవ్ర మానసిక ఒత్తిళ్ల నేపథ్యంలో ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం ద్వారా ప్రశాంత జీవనం సాగించాలన్నారు. కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా చిన్నారుల నాట్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. పలువురు భక్తులు ఆంజనేయస్వామి వేషదారణలో ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, జనసేన నాయకులు భవానీ రవికుమార్, కమిటీ సభ్యులు, నిర్వాహకులు, ప్రమోద్‌స్వామి, సుంకు వేణుగోపాల్, ఆకుల రాఘవేంద్ర, ఎమ్రాల్డ్ రమణ, టీచర్ ప్రసాద్, సత్యనారాయణ, కామర్స్ రఘు, మురళి, రవి, హర్షద్‌జైన్, రామకృష్ణ, పవన్ పాల్గొన్నారు.





# విద్యార్థులకు ఆహార భద్రతతో కూడిన విద్యే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సవిత

చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి







సభలో మాట్లాడుతున్న మంత్రి సవిత,హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, విద్యార్థులకు భోజనము వడ్డిస్తున్న మంత్రి సవిత ఎంపీ బీకే పార్థసారథి

**పెనుకొండ జనవరి 4 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఆహార భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. శనివారం పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథితో కలిసి ప్రారంభించిన తదనంతరం ఆమె ప్రసంగించారు.

రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించామన్నారు. ఈ పథకం వల్ల 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి రాబోయే 3 నెలల కోసం తమ ప్రభుత్వం రూ.27.39 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి మరో రూ.85.84 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుతో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పేద కుటుంబాల పిల్లలకు ఎంతో మేలుకలుగుతోందన్నారు. దీనివల్ల ఉన్నత విద్యకు సంబంధించి డ్రాపౌట్లు తగ్గే అవకాశముందన్నారు. అదే సమయంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు పస్తులతో ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండబోదన్నారు. విద్యతోనే పేదల తలరాతలు మారతాయని, ఆర్థిక అవకాశాలు మెరుగుపరుచుకునే అవకావశం కలుగుతుందని ఆమె అన్నారు . ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను ప్రభుత్వం ద్వారాపంపిణీ చేశామన్నారు.రాష్ట్ర విభజన కారణంగా 2014-19లో మధ్య తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నా,సీఎం చంద్రబాబునాయుడు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి జూనియర్ కళాశాలలో అమలు చేసే మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపేశారన్నారుఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో విద్యార్థుల కష్టాలను స్వయంగా చూసిన రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ అధికారంలోకి రాగానే జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారన్నారు .సభలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు డ్రగ్స్, గంజాయి వినియోగంతో జీవితాలు దుర్భరంగా మారుతాయని ఆయన అన్నారుమత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. జగన్ పాలనలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా అయ్యిందన్నారు. దీనివల్ల ఎందరో విద్యార్థులు, యువకులు తమ అమూల్యమైన జీవితాలను కోల్పోయారన్నారు. అదేవిధంగా విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం మానుకోవాలన్నారు . విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సవిత హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి లు మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఎంపీడీవో నరేష్ కృష్ణ తెలుగుదేశం నాయకులు బొక్సంపల్లి రామకృష్ణ శ్రీనివాసులు పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ త్రివేంద్ర సిద్దయ్య జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాడ్మింటన్‌లో ఆంధ్రప్రదేశ్ ఆణిముత్యాలు

- జాతీయ టోర్నిలో రన్నర్స్ గా కవలలు - హిందూపురానికి వన్నెతెచ్చిన యజ్ఞ శ్రీ, యజ్ఞ దత్



తల్లిదండ్రులతో యజ్ఞ శ్రీ, యజ్ఞ దత్



కోచ్‌తో చిచ్చర పిడుగులు

**హిందూపురం డిసెంబర్ 25 ప్రభాతవార్త**

పట్టుదల, కఠిన శిక్షణతో 13 ఏళ్ల బాల్య వయసులోనే నేషనల్ లెవెల్ బాడ్మింటన్ క్రీడలో సత్తా చాటి హిందూపురానికే కాకుండా యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారు కవల లైన యజ్ఞ శ్రీ, యజ్ఞ దత్. పట్టణంలోని ప్రముఖ వ్యాపార వేత్త డి.వి.రాందాస్, పద్మావతమ్మల ఏకైక కుమారుడు డి.ఆర్. వెంకటేష్, అశ్విని దంపతులకు కవల పిల్లలైన యజ్ఞ శ్రీ, యజ్ఞ దత్ స్థానిక లోటస్ విద్యా సంస్థలో 8 వ తరగతి చదువుతున్నారు. వెంకటేష్ బాడ్మింటన్ క్రీడాకారుడు కావడంతో తన పిల్లల్ని కూడా క్రీడల్లో ప్రోత్సహించేందుకు స్థానిక దండు రోడ్డులో ఏకంగా ఒక ఇండోర్ స్టేడియం ను నిర్మించారు. అంతే కాకుండా కదిరికి చెందిన రాజేష్ ఇక్కడే ఉంటూ నాలుగేళ్లుగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పోటీలు ఎక్కడ జరిగినా గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగి విజయకేతనం ఎగురవేస్తున్నారు ఈ చిన్నారులు. నాలుగేళ్లలో అనేక ఈవెంట్లలో పాల్గొని 100 కు పైగా కప్ లను సాధించారంటే ఈ ఇద్దరు చిచ్చర పిడుగుల ఘనత ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి అనంతపురం జిల్లా లో బాలురు, బాలికల విభాగంలో, డబుల్స్ లో యజ్ఞశ్రీ, యజ్ఞ దత్ లు ఐదు సార్లు విజేతలుగా నిలవడం విశేషం. శాప్ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ జోన్ పోటీల్లో కూడా వీరిద్దరే విజేతలుగా నిలిచారు. అదే జోరుతో 2023 సంవత్సరంలో బాల, బాలికల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో కూడా స్టేట్ చాంపియన్లు గా గెలుపొంది సంచలనం సృష్టించారు. ఒరిస్సాలో జరిగిన అంతర్రాష్ట్ర పోటీల్లో కూడా నాలుగు విభాగాల్లోనూ ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్లుగా మరోసారి వీరు ఆవిర్భవించారు. హిందూపురం వేదికగా 2024లో జరిగిన అంతర్ జిల్లాల పోటీల్లో మళ్లీ అదే ఊపును కొనసాగించి ఘన విజయాలను సొంతం చేసుకున్నారు. వరుస విజయాల పరంపర ను గుర్తించి న క్రీడా విభాగం అధికారులు, బాడ్మింటన్ క్రీడా సంఘం ప్రతినిధులు ఈ ఇద్దర్నీ నేషనల్ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపిక చేశారు. అదే సంవత్సరంలో చెన్నైలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో యజ్ఞ శ్రీ రన్నర్స్ గా నిలిచింది. 2014 డిసెంబర్ లో ఢిల్లీలో జరిగిన నేషనల్ స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొని యజ్ఞశ్రీ రన్నర్స్ గా ప్రతిభ చాటింది. బాలుర విభాగంలో యజ్ఞ దత్ కూడా రన్నర్స్ గా స్థానం సాధించారు. కేవలం 13 ఏళ్ల వయసులోనే అన్ని దశల్లో, అన్ని విభాగాల్లో ఛాంపియన్లుగా నిలిచిన చిన్నారులు నిజానికి ప్రతి రోజు కూడా కఠిన శిక్షణను తీసుకుంటున్నారు. ఆషా మాషీగా వారికి విజయాలు దక్కుతున్నాయి అనుకుంటే పొరపాటే. ఉదయం గ్రౌండ్ లో రన్నింగ్ సహా ఫిజికల్ ఫిట్ నెస్ వ్యాయామం, సాయంత్రం స్టేడియంలో గంటల తరబడి కోచ్ రాజేష్ నేతృత్వంలో బాడ్మింటన్ శిక్షణ తీసుకుంటున్నారు. అపురూప విజయాలతో ఒక్క హిందూపురానికే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా క్రీడాకారుల తండ్రి వెంకటేష్ మాట్లాడుతూ తను బాడ్మింటన్ రోజూ ఆడటం చూసిన తన పిల్లలు కూడా ఎంతో ఆసక్తి చూపారన్నారు. వారిద్దరిని అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నానని చెప్పారు. యజ్ఞశ్రీ మాట్లాడుతూ భారతదేశ ప్రఖ్యాత క్రీడాకారిణి పి.వి. సింధు స్ఫూర్తితో ఒలంపిక్స్ కు ఆడాలన్నదే తన కల అని చెప్పారు. భారత్ తరపున ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ సాధించాలన్నది తన గోల్ అని ఉద్వేగంగా పేర్కొంది. యజ్ఞ దత్ కూడా ఇదే ధీమాని వ్యక్తం చేయడం విశేషం. రానున్న రోజుల్లో చిన్నారుల కలలు సాకారం కావాలని హిందూపురం ప్రజలు, క్రీడాకారులు ఆకాంక్షిస్తున్నారు.

# విద్యార్థుల ఆకలి తీర్చేందుకే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ... ఎమ్మెల్యే పల్లె



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

**కొత్త చెరువు జనవరి 4 ప్రభాతవార్త.**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆరోగ్య రుచి కర కరమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నీ ప్రభుత్వ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించారని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పేద విద్యార్థుల ఆకలి తీర్చేందుకే ఈ ఏడాది లో రూ.27.39 కోట్లతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకే ఈ పథకాన్ని ప్రారంభించారు . వచ్చే ఏడాది నుంచి ఈ పథకాన్ని కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం 85.84 కోట్లు మధ్యాహ్నం భోజన పథకానికి నిధులు కేటాయిస్తోందని విద్యార్థులకు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర బడ్జెట్ లో విద్యాభివృద్ధికి రూ 23 26 కోట్ల ను నిధులు కేటాయించి విద్యార్థుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. . రాష్ట్రం ఆర్థిక లోటుతో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం నిరుద్యోగులకు మెగా డీఎస్సీని అతి త్వరలో 16, 037 టీచర్ పోస్టులను భక్తి చేయన్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు కొత్త ఆలోచనతో నూతన సాంకేతిక విధానాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు పాత విధానాలకు స్వస్తిపలకాలని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. విద్యార్థులు చదువుతోపాటు మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు చదువుతూనే విజ్ఞానం లభిస్తుందని ఆయన చెప్పారు. ప్రతి విద్యార్థి మానవతా విలువలను పెంపొందించుకోవాలని కోరారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని పూర్తి చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి డీఈవో జి కిష్టప్ప ,డిఐ ఈవో రఘునాథరెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతిర్లత మండల తహసిల్దార్ నీలకంఠ రెడ్డి, అధ్యాపకులు దామోదర్ రవీందర్ రెడ్డి చంద్రమోళి స్థానిక మండల కన్వీనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కొత్తచెరువు రైల్వే స్టేషన్ వద్ద రహదారి పరిశీలించిన ఎమ్మెల్యే. కొత్తచెరువు రైల్వే స్టేషన్ సమీపంలో రైతులు పొలాల వద్దకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి పలువురు రైతులు తీసుకొచ్చారు. కొత్తచెరువు రైల్వే స్టేషన్ వద్ద రహదారిని రైతులతో కలిసి శనివారం పరిశీలించారు. సుమారు ఈ ప్రాంతంలో 1500 ఎకరాలకు పైగా రైతులు వేరుశనగ వరి మొక్కజొన్న పంటలు ఉద్యాన పంటలు సాగు చేసుకుంటున్నారని రైల్వే ట్రాక్ వల్ల పొలాలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేదని ఇక్కడ అండర్ రైల్వే బ్రిడ్జిని ఏర్పాటు చేసి రైతుల ఆదుకోవాలని పలువురు రైతులు ఎమ్మెల్యే మాజీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయంపై సంబంధిత రైల్వే మంత్రి రైల్వే ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు ,రైతులు రఘుపతి నాగేంద్ర ప్రసాద్ రవిశంకర్ పార్థసారథి విజయ్ నమస్తే హరి పెద్దన్న వెంకట్రామప్ప రంగప్ప చలపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం జిల్లాకు వరం

- కరువు ప్రాంతంలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది
- రామగిరిలో పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, జనవరి 4 ప్రభాతవార్త**

కరవు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ఒక వరంలాంటిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి జూనియర్ క ళాశాలలో ఈ పథకాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా కళాశాలలో తరగతి గదులు, భవనాన్ని పరిశీలించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే అంశం మీద అవగాహన కల్పించి, విద్యార్థులతో చర్చించారు. ఆ తర్వాత విద్యార్థులకు భోజనం వడ్డించి విద్యార్థుళతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. రామగిరి మండలం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ గతంలో చదువుకోవాలంటే సరైన పాఠశాలలు ఉండేవి కాదన్నారు. అందుకే ఈ రోజుల్లో పరిటాల రవీంద్ర 10వ తరగతి వరకు మాత్రమే చదువుకోగలిగారన్నారు. ఈ పరిస్థితిని గమనించి, మండలంలో అనేక ప్రాంతాలకు పాఠశాలలు, పేరూరులో గురుకుల పాఠశాల తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా

మిగతా 4లో...

# ఏ విద్యార్థి ఆకలితో ఇబ్బందిపడకూడదనే మధ్యాహ్న భోజనం ఏర్పాటు

- అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారు... మీ తీరు మార్చుకోండి.

న- విద్యార్థి చరణ్‌తేజ్ ఉన్నత చదువులు చదివేవరకు మొత్తం బాధ్యత తీసుకుంటాం..

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 04 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడకూడదని ఆలోచించి కూటవమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీమతి డొక్కా సీతమ్మ పేరు పెట్టి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారని భోజనం వృదా చేయకుండా విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నేడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభించడానికి కుందుర్పి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు ముఖ్యఅధిదిగా ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు పాల్గొ న్నారు. ముందుగా నాయ కులు, అధ్యాపకులతో కలిసి ఎమ్మెల్యే అమి లినేని జ్యోతిప్రజ్ఞవలన చేసి మధ్యాహ్నబోజనాన్ని ప్రారంభిం చారు. భోజనం ఎలా ఉందో స్వయంగా తిని నాణ్యత బాగుందని, ఇలాగే కొన సాగించాలని ఎమ్మెల్యే మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా

మిగతా 4లో...

# నాటి అనంత కృషి ఫలితం..నేడు జిల్లాకు కృష్ణ జలాలు

- ఎంపిగా.. ఎమ్మెల్యేగా.. ఎమ్మెల్సీగా.. పని చేసిన ఏకైక నేత అనంత
- విలువలు విశ్వసనీయత "అనంత" మార్గం
- నేటితరం నేతలకు స్ఫూర్తి ప్రదాత అనంత వెంకటరెడ్డి
- నేడు అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతి



దివంగతనేత అనంత వెంకటరెడ్డి (ఫైల్‌ఫోటో)

**అనంతపురం సిటీ, జనవరి 4 ప్రభాతవార్త**

కరువు నిలయమైన అనంతపురం జిల్లాకు శాశ్వితంగా కృష్ణ జలాలు తీసుకురావడంతోపాటు కరువు నివారణ చర్యల ద్వారానే రైతాంగానికి మేలు చేకూరుతుందని భావించి ఆ దిశగా కృషి చేసి నేడు కృష్ణ జలాలు అనంతపురం జిల్లాకు తీసుకురావడంలో దివంగత నేత అనంత వెంకటరెడ్డి కృషి మరువలేనిది. తొలి తరం సాగునీటి ప్రాజెక్టుల పోరాట యోధుడిగా దివంగత నేత అనంత వెంకటరెడ్డి జిల్లా ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారు. జిల్లాలో సాగునీటి రంగం సాధనకై అనంత వెంకటరెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా జిల్లాలో హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టుకు అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా పేరుపెట్టి చిరస్థాయిగా ఆయన పేరును జిల్లా ప్రజల మదిలో నిలిచేలా గుర్తింపును అందించారు. దివంగత నేత అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన సేవనలు గుర్తు చేసుకుంటూ.. విలువలు విశ్వసనీయతలు తన రాజకీయ జీవితంలో చివరి వరకు కొనసాగించి దివంగత నేత అనంత వెంకటరెడ్డి నేటి తరం నేతలకు స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తున్నారు. జిల్లా రాజకీయాలలో స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్సీ గా, ఎమ్మెల్యేగా, ఎంపిగా సేవలు అందించిన ఏకైక నాయకుడు అనంత వెంకటరెడ్డి మాత్రమే కావడం విశేషం. అనంతపురం జిల్లా రాజకీయాలలో, జిల్లా అభివృద్ధిలో, సాగునీటి సాధనలో దివంగత నేత అనంత వెంకటరెడ్డి స్థానం చిరస్మరణీయంగా నిలుస్తోంది. అనంత వెంకటరెడ్డి 1921 జులై 1న అనంతపురం జిల్లాలో జన్మించారు. గుంటూరులోని సింధూకళాశాలలో బిఎ చదివి, కర్ణాటక రాష్ట్రంలోని బల్గాంలో న్యాయ విద్య అభ్యసించారు. విద్యార్థి దశలోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధునిగా సేవలు అందించారు. అనంతరం అనంతపురం నగరంలో న్యాయ వృత్తిని ప్రారంభించి 35 సంవత్సరాల పాటు న్యాయవాదిగా సేవలు అందించి పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడా పనిచేశారు. విద్యార్థి దశలో క్రీడల్లో సైతం రాణించి అనేక పతకాలు సాధించారు. భారతజాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించి జిల్లా కాంగ్రెస్ కమిటీలో పలు పదవులు చేపట్టి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సైతం పనిచేశారు. ప్రత్యేక ఎన్నికల ద్వారా ఎమ్మెల్సీ గా, ఎమ్మెల్యే, ఎంపిగా సైతం ఎన్నికై చట్ట సభల్లో అనంత గొంతుకలు వినిపించారు. పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన సమయంలో తొలిసారిగా అనంతపురం జిల్లా కరువుపై పార్లమెంట్‌లో గళం విప్పి కరువు నివారణ చర్యల ఆవశ్యకతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. అనంత వెంకటరెడ్డి కృషి ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 6 జిల్లాల్లో దుర్భిక్షప్రాంతం అభివృద్ధి పథకం ఎడారి అభివృద్ధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. అదే



మహానేత వైఎస్‌ఆర్‌తో అనంత వెంకటరెడ్డి (ఫైల్‌ఫోటో)

విధంగా కరువు నివారణ శాశ్విత పరిష్కారం కోసం అధ్యాయనం చేసేందుకు పార్లమెంట్ సభ్యునిగా జిల్లాలోని పాత్రికేయులను రాజస్థాన్‌లోని జై సల్మేర్ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. అంతేకాకుండా తాగునీటి ప్రాజెక్టుల సాధనతోనే అనంతపురం జిల్లా కరువు నివారణ సాధ్యం అవుతుందని భావించి సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం పోరాటం చేసిన తొలి తరం నేతగా అనంత వెంకటరెడ్డి గుర్తింపు పొందారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కృష్ణాజలాలను అందించే హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి

మిగతా 4లో...

02ATP27_02ATP27.qxd 04-01-2025 PM 10:48 Page 1



## కిషోర వికాసం, బాలికల భవిష్యత్తుకు పునాధి- సిడిపిఓ పద్మావతి

**డి.హిరేహాళ్, జనవరి 04 ప్రభాతవార్త:**



మావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ పద్మావతి

కిషోర వికాసం, బాలికల బంగారు భవిష్యత్తుకు పునాధి వేస్తుందని, వారి విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబన పై అవగాహన కల్పించి మెరుగైన సమాచారం కోసం పాటు పడాలని రాయదుర్గం సిడిపిఓ ఎ.ఎల్ పద్మావతి పేర్కొన్నారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండలం లోని అన్ని గ్రామాల టీచర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, సచివాలయ వెల్ఫేర్లు, కిషోర వికాసం పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించి అనంతరం సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ కిషోర వికాసం, సమాజ వికాసం అని తెలిపారు. 11-18 సంవత్సరాల బాలిక తన పూర్తి సమారస్యాన్ని తెలుసుకోగలిగేలా ఈ కార్యక్రమం ద్దారా చేయూత ఇవ్వడం మన అందరి లక్ష్యం అన్నారు. ప్రతి గ్రామంలో బాలికలకు సంఘాలను ఏర్పాటుచేసి అవగాహన కల్పించడంతో పాటు సమస్యల పరిష్కారాలనికి కలిసి కట్టుగా కృషి చేద్దామన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నజనిన్ బేగం, ఈఓఆర్డీ యోగానంద, టిఓటీలు బి నాగరత్న, సూపర్‌వైజర్, ఎస్‌జీటీ మురళీమోహన్, లెక్చర్ కే. రేణుకాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ శాంతకుమారి, ఎఎన్ఎమ్‌లు, టీచర్లు, సచివాలయ వెల్ఫేర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, జీఎమ్ఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా మునివేలు.

**డి.హిరేహాళ్, జనవరి 04 ప్రభాతవార్త:**



తహసీల్దార్ మునివేలు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా మునివేలు విధుల్లో చేరడం జరిగింది. బొమ్మనహాళ్ మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న మునివేలు డి.హిరేహాళ్‌మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా శనివారం బాధ్యతలు చేపట్టారు. డి.హిరేహాళ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న అనిల్‌కుమార్ లాగ్ లీవ్‌లో పోవడంతో ఉన్నతాధికారులు బొమ్మనహాళ్ తహసీల్దార్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించారు.

## మల్లికార్జున గౌడ భౌతికకాయానికి నివాళులర్పించిన కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు

**బ్రహ్మసముద్రం జనవరి 4 ప్రభాతవార్త**



నివాళులర్పిస్తున్న పాల బండ్ల శ్రీరాములు

మండల కేంద్రంలో జెడ్పిటీసీ ప్రభావతి చిన్నాన్న బీపీ మల్లికార్జున గౌడ అనారోగ్యంతో మృతి చెందారు. కళ్యాణ దుర్గం నియోజక వర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు టీడీపీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు మల్లికార్జున పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం మల్లికార్జున కుటుంబ సభ్యులను పరామర్శించి టీడీపీ పార్టీ ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పిటీసీ ప్రభావతి, టీడీపీ నాయకులు గోంచి గారి శివారెడ్డి, పాలవెంకటాపురం టీడీపీ నాయకులు రామ్మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి, రేషన్ డీలర్ కృష్ణా, పసులప్ప గారి రామచంద్ర, ఎం వన్నూరుస్వామి, వడ్డే శ్రీనివాసులు, ఐటీడీపి మండల అధ్యక్షుడు ఎం లోకేష్, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

**బ్రహ్మసముద్రం, జనవరి 4 ప్రభాతవార్త**



కాలేజీలో మధ్యాహ్న భోజనం ప్రారంభించిన ప్రిన్సిపల్

మండల కేంద్రం లోని లోని జిల్లాపరిషత్ పాఠశాల యందు నూతనంగా ప్రారంభించిన కాలేజ్ నందు ప్రభుతం ప్రతిష్ఠాత్మకంగా చెప్పట్టిన మధ్యాహ్న భోజనం పతకాన్ని కళా శాల ప్రిన్స్‌పల్ చంద్రమోళి ప్రారంభించారు దూరాలనుండి వచ్చుకాలేజ్ విద్యార్థులకు నూతనంగా ప్రారంభించిన మధ్యాహ్న భోజనం పత్నక ఒకవరమని విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు.

## కే.టీ.యస్ కళాశాలలో జాబ్ మేళా

**రాయదుర్గం రూరల్ జనవరి 04 ప్రభాతవార్త**

స్థానిక కే.టి. యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 10వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరగబోతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ రఘురామమూర్తి గారు తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు పుషన్ ఫైనాన్స్ లిమిటెడ్, అమెజాన్,హుండై మొబీస్ కంపెనీలు హాజరవుతాయని, 230 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఇంటర్, డిగ్రీ బిటెక్, ఐ. టి. ఐ. మరియు డిప్లొమా చదివినవారు ఈ ఉద్యోగాలకి అర్హులని అన్నారు. కనుక ఆసక్తి కలిగిన వారు తమ అర్హతా ధృవపత్రాలతో 10వ తేదీ ఉదయం 10 గంటలకి కే.టీ.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరుకావాలని తెలియజేశారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు

**కంబదూరు, జనవరి 4 ప్రభాతవార్త**



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న టిడిపి నాయకులు

ఏపి కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు శ్రీకారం చుట్టగా, కంబదూరు మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు జ్యోతి ప్రజ్వలనగావించి మధ్యాహ్నం భోజన పథకాన్ని శనివారం



సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహన్ చౌదరి

టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం శుభ పరిణామన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, మాజీ జడ్పిటిసి కరణం రామ్మోహన్ చౌదరి,స్థానిక టిడిపి నాయకులు దండా వెంకటేశులు,మాజీ సర్పంచి గాజుల శ్రీరాములు,తలారి ఎర్రిస్వామి, ఆవుల తిప్పేస్వామి,లింగ సురేంద్ర, గాజుల మారుతి కళాశాల ప్రిన్సిపల్ శ్రీవల్లి, మండల విద్యాశాఖ అధికారులు మధుమోహన్, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సర్వే పూర్తి చేయండి

**హిందూపురం టౌన్ జనవరి 04 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ

హిందూపురం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పంచాయతీలలో హౌస్ హోల్డ్ సర్వే, ఎన్పిసిఐ, ఎంఎస్ ఎంఈ, సిటిజన్ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఏఓ సుదీర్ తెలిపారు శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏఓ పంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో సర్వేలు పూర్తి చేయడంతో పాటు వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు అర్హులందరికీ అభివృద్ధి సంక్షేమపథకాలు అందేలాచూడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కెంచరాయప్ప సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**హిందూపురం టౌన్ జనవరి 04 ప్రభాతవార్త**



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 2025 క్యాలెండర్లు శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ గంగప్ప ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి అంజన మూర్తి తదితరులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా అంజన మూర్తి మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలు,పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల హక్కులు సాధించుకోవాలని అలాగే మే మాసంలో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ మార్చిలో 10వ తరగతి పరీక్షల్లో హిందూపురం మండలాన్ని అగ్ర స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, మల్లికార్జున, వెంకట రమనప్ప,ఆదినారాయణ, మోహన్ కుమార్, ఉమామహేష్,సలీం,రవీంద్ర, అనీష్‌అహ్మద్, గంగాధర్, రామాంజనేయులు, పరందాములు, అంజనేయులు,సూర్యనారాయణ,నరసింహమూర్తి, శ్రీనివాస రెడ్డి, ఇలియాజ్,పోతన్న, ప్రేమ్ కుమార్, ప్రభాకర్, జగన్, సఫీఫుల్ల, వెంకటేష్ నాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దొంగ బంగారం కేసులో విచారణ

**హిందూపురం జనవరి 04 ప్రభాతవార్త**

కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా కొడిగేనహళ్లి పోలీసులు శనివారం హిందూపురం పట్టణానికి వచ్చారు కొడిగేనహళ్లి ఆయా ప్రాంతాల్లో పలు దొంగతనాల కేసులలో పట్టుబడిన నిందితులను కర్ణాటక పోలీసులు విచారించగా దొంగ బంగారాన్ని హిందూపురం పట్టణంలో విక్రయించామని తెలుపగా దీంతో దొంగ బంగారం ఎవరికీ అమ్మారో గుర్తించాలని స్థానిక పోలీసుల సాయంతో నిందితులను తీసుకువచ్చి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో విచారణ కొనసాగుతోంది.

## హైందవ శంఖరావంకు బయల్దేరి వెళ్లిన హిందూ సోదరులు

**శెట్టూరు, జనవరి 4 ప్రభాతవార్త**




విజవాడకు బయల్దేరుతున్న హిందూ సోదరులు

ఐదో తేది విజయవాడలో జరుగు హైందవ శంఖరావం సభకు శెట్టూరుమండలంలోని ప్రతి గ్రామం నుంచి భారీగా హిందూ సోదరులు స్వచ్ఛందంగా బయల్దేరి వెళ్లారు. హిందువులపై జరుగుతున్న టువంటి దాడులను అరికట్టాలని హిందూ దేవాలయాల్లో అన్యమతస్తుల అధికారం నశించాలని, హిందూ దేవాలయాల్లో తొలగించాలని, దేవాదాయ, ధర్మశాఖ దేవాలయాలను రాజకీయ పెత్తనం తీసివేయాలని అనేక డిమాండ్లతో రేపు విజయవాడలో లక్షలాది మందితో జరుగు హైందవ శంఖరావం సభకు, తమవంతుగా మండలంలోని ప్రతి గ్రామం నుంచి హిందూ సోదరులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండలతంలోని హిందూ సోదరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ నుండి టిడిపి పార్టీలోకి పది కుటుంబాలు చేరిక



వైసిపి పార్టీ కార్యకర్తలను టిడిపి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం రూలర్ జనవరి 4 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన పది వైసీపీ కుటుంబాలు శనివారం రోజున తెలుగుదేశం పార్టీలో చేరారు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు సంక్షేమంలోపది వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే సురేంద్ర బాబు కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా బోరంపల్లి టిడిపి నాయకులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన మరి కొంతమంది వైసీపీ నాయకులు కార్యకర్తలు టిడిపి పార్టీలో చేరుతారని టిడిపి నాయకులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకి చెప్పారు.

## శబరిమలై అయ్యప్ప స్వామిని దర్శించుకున్న జడ్పిటిసి

**- మండల అయ్యప్పస్వామి భక్తులతో శబరిమలైకు తరలిన జడ్పిటిసి**



శబరిమలై దర్శనానికి వెళ్లిన దృశ్యం

**అగళి, జనవరి 4 ప్రభాతవార్త**

అగళి మండల తెలుగుదేశం పార్టీ రాయలసీమ ఏకైక జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో అగళి మండలంలోని అయ్యప్ప మాలను ధరించిన భక్తులతో శబరిమలైకు బయల్దేరి వెళ్లారు. భక్తులు 41 రోజులపాటు దీక్ష పూని ఇరుముడి కట్టుకుని శబరిమలైకి వెళ్లారు. 41 రోజులు నిష్టతో అయ్యప్పస్వామి భజనలను, కీర్తనలను పాడుతూ రథోత్సవాన్ని రెండు రోజుల క్రితం పూర్తి చేశారు. ఇరుముడి కార్యక్రమంతో శబరిమలైకు బయల్దేరి వెళ్లారు. గణపతి, అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్య స్వామిలను అరటి గెలలతో అందంగా అలంకరించి, 18 మెట్లను తయారు చేసి, 18 మెట్లకు కర్పూర దీపాలను వెలిగించారు. అగళి మండల ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుబిక్షంగా, సంతోషంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో శబరిమలై యాత్రను చేస్తున్నట్లు జడ్పిటిసి ఉమేష్ ఈ సందర్భంగా తెలిపారు.

## హైందవ శంఖారావానికి భారీగా తరలిన హిందువులు

**హిందూపురం జనవరి 4 ప్రభాతవార్త**



రైల్వే స్టేషన్ లో తరలుతున్న హిందువులు

రాష్ట్ర రాజధాని విజయవాడ కేంద్రంగా ఆదివారం తలపెట్టిన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు హిందూపురం నుంచి పెద్ద సంఖ్యలో హిందువులు బయలుదేరి వెళ్లారు. శనివారం సాయంకాలం స్థానిక రైల్వే స్టేషన్ కు విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బిజెపి, వివిధ దేవాలయాల కమిటీల ప్రతినిధులు తదితరులు వందలాదిమంది చేరుకున్నారు. శంఖారావం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రైలు ఏర్పాటు చేయగా అయ్యప్ప స్వామి ఆలయం అన్నదాన కమిటీ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. నేషనల్ సీడ్స్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులైన రమేష్‌రెడ్డి, చారుకీర్తి, అశోక్, నిమ్మకాయల రాము, మేడం వరప్రసాద్, కరణం నాగేష్ బాబు, టి కె బాబు, రవితేజ రెడ్డి, ఈడిగ నారాయణస్వామి తదితరులు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

## ఇస్తేమా ఏర్పాట్లు పరిశీలించిన వైసీపీ నాయకులు

**హిందూపురం జనవరి 4 ప్రభాతవార్త**



ఏర్పాట్లు పరిశీలిస్తున్న వేణు రెడ్డి, జబీవుల్లా

హిందూపురంలో ఈ నెల 6, 7 తేదీల్లో ముస్లింలు ఇస్తేమా నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను వైఎస్ఆర్సిపి నాయకులు పరిశీలించారు. శనివారం మోతకుపల్లి వద్ద ఏర్పాటుచేసిన మైదానం లో వైసీపీ నియోజకవర్గ నాయకులు వేణు రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జెబి ఉల్లా, కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్ తదితరులు పర్యటించారు. కార్యక్రమానికి హాజరయ్యే జనం కు కావలసిన సదుపాయాలు, మొదలు అంశాలపై వారు చర్చించారు.

## అన్నదాతలకు థాంక్స్ - కమిటీ చైర్మన్ రమేష్

**హిందూపురం జనవరి 4 ప్రభాతవార్త**



దాతలను సన్మానిస్తున్న దృశ్యం

స్థానిక బెంగళూరు రోడ్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాల ధార భక్తులకు అన్నదానం చేసేందుకు ఆర్థికంగా సహకరించిన దాతలు అందరికీ దేవాలయం అన్నదాన కమిటీ చైర్మన్ డిఇ రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 48 రోజులపాటు జరిగిన అన్నదానం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా దాతలు మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, నెట్టెప్ప, భాస్కర్, అమర్నాథ్ తదితరులను ఈ సందర్భంగా ఘనంగా సత్కారం చేశారు.

## పేద విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్నం బోజనం పథకం.

**కణేకల్లు, జనవరి 04 ప్రభాతవార్త:**




సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరాజులు

కణేకల్లు పట్టణంలో జూనియర్ ప్రభుత్వ కాలేజీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరిట



విద్యార్థులకు బోజనాన్ని అందజేస్తున్న అధికారులు, నాయకులు

మధ్యాహ్న బోజన పథకంను శనివారం ప్రారంభించారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుండి కాలేజీకి వస్తున్న విద్యార్థులకు ఈ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనందరాజులు తెలిపారు. ఈ సందర్భంగా ఆనందరాజులు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ పేరు పెట్టడానికి గల కారణం గురించి ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు కరువు కాటకంలో ఉన్నప్పుడు డొక్కా సీతమ్మ ప్రజలందరిని ఆదుకుందని, ప్రజలకు అన్నం పెట్టిందని అందుతకే పేద విద్యార్థుల కోసం మన రాష్ట్ర ప్రభుత్వం ఆమె పేరుమీదుగా డొక్కా సీతమ్మ పేరు పెట్టారని తెలిపారు. అలాగే మంచి భోజనం కూడా విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుమీద దృష్టి పెట్టాలని, మంచిగా చదవాలని, జీవితంలో పైకి రావాలంటే చదువు ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే అనంతపురం జిల్లాలో 476కాలేజీలు ఉన్నా మన కణేకల్లు కాలేజీ రెండో స్థానంలో ఉందని తెలిపారు. విద్యార్థులందరూ మంచిగా చదివితే మన కణేకల్లు పట్టణం మొదటి స్థానం తెచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కన్వీనర్ కళేకుర్తి లాలెప్ప, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్‌బాబు, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ పణికుమార్, ఎంఈఓలు, కాలేజీ ప్రిన్సిపల్ ఆంజినేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేయాలి- సిఈఓ

**గుమ్మఘట్ట, జనవరి 04 ప్రభాతవార్త:**



సిబ్బందితో మాట్లాడుతున్న సీఈఓ ఆర్.రామచంద్రారెడ్డి

సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ముఖ్యకార నిర్వహణ అధికారి జిల్లా పరిషత్ సీఈఓ ఆర్. రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని క్షేత్రస్థాయి పర్యటనకు రావడం జరిగినది. ఇందులో భాగంగా మండలంలోని రంగసముద్రం గ్రామసచివాలయాన్ని సందర్శించి సచివాలయంలో ఉన్నటువంటి రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న వివిధ సర్వేలు, కులగణన మరియు సంక్షేమ పథకాలు పురోగతిపై పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. తదనంతరం మండల పరిషత్ కార్యాలయంను సందర్శించి వివిధ అభివృద్ధి పనుల గురించి మరియు సర్వేల పురోగతిపై దిశా నిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మీ సహాయం ఎన్నటికీ మరువలేనిది

**మంత్రి చొరవతో నీటి సమస్య పరిష్కారం.**

**మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేసిన బీసీ కాలనీవాసులు.**



బోరు బావిని ప్రారంభిస్తున్న మంత్రి సవిత

**రొద్దం. జనవరి 4 ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన బీసీ కాలనీలో గత కొన్నేళ్లుగా నీటి సమస్య ఉండేది సమస్యను మంత్రి సవితమ దృష్టికి తీసుకెళ్లగా యుద్ధ ప్రాతిపదికన బోరు వేయడంతో సమృద్ధిగా నీళ్ల పడటంతో మంత్రి సవిత వెంటనే అధికారులకు బోరుబావికి కావలసిన మోటారు పంపు కేబులు పైపులు స్టార్టరు తగిన సామాగ్రి ఏర్పాటు చేయించి మంత్రి సవిత బోరుబావి స్టార్టర్ ను ఆన్ చేయడంతో రెండు ఇంచుల నీరు బయటికి రావడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు మంత్రి సవితకు ఏమిచ్చి మీ రుణం తీర్చుకోవాలని కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కోడి రంగనాథస్వామి ఆలయానికి విరాళం

**లేపాక్షి, జనవరి 4 ప్రభాతవార్త**



విరాళం అందచేస్తున్న నవీన్‌నిశ్చల్

మండలంలోని కోడి రంగనాథస్వామి ఆలయానికి తనవంతుగా డాక్టర్ సాయిప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవీన్‌నిశ్చల్ 50 వేల రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రంగనాథస్వామి ఆశీస్సులు నవీన్‌నిశ్చల్ కుటుంబానికి ఎల్లవేళలా వుండాలని కోరుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్, సజ్జగంటప్ప, అశోక్, మంజునాథ్, క్రిష్టప్ప, నరేష్, నాగరాజు, హనుమంతప్ప, రామయ్య, నర్సిగౌడ్, దాసన్న, క్రిష్టప్ప, తిమ్మారెడ్డి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల ప్రభుత్వం తీరు మారాలి.

**-సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్**

**రాయదుర్గం రూరల్, జనవరి 04 ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్.

కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరు వెంటనే మార్చుకోకపోతే ఆందోళనలు ఉదృతం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం పట్టణంలో ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో సిపిఐ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని, ఏడాది కాలంగా రైతులు ఆందోళనలు చేస్తే కేంద్ర ప్రభుత్వం చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆందోళనలు తాత్కాలికంగా వాయుదా వేశారు. అయితే నేడు మళ్ళీ ఆ చట్టాలను అమలుపంరిచేందుకు కుట్రరు చేయడం చాలా భాదాకరమని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు మార్చుకోకపోతే గ్రామ స్థాయిలో రైతులను సంఘటితం పరిచి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గతంలో వైసిపి పాలన నే కొనసాగిస్తుందని ఎద్దేవ చేశారు. పేదల ప్రభుత్వమని చెప్పుకునే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే విద్యుత్‌చార్జీలను పెచిందని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెంపు గత ప్రభుత్వ తప్పిదమైనప్పటికి ఎన్డీఏ కూటమి ప్రజలకు రాయితీతో విద్యుత్ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 10వ తేదీన రైతులు, కార్మికులు, యువజనుల, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ధర్నాకు విద్యార్థులు, మేదావులు, రైతులు, కర్షకులు, కార్మికులు భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలుకా కార్యదర్శి నాగార్జున, పట్టణ కార్యదర్శి కొట్రేష్, తిప్పేస్వామి, నరసింహులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజల ముందుకు అధికారులు

**విడపనకల్లు, జనవరి 4 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్ సునీతబాయి

మండలంలోని ఎన్.తిమ్మాపురం గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సును ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్, తహశీల్దార్ సునీతబాయి ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతబాయి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ప్రజల సమస్యల పరిష్కారానికి కీలక వేదికగా నిలుస్తాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను తెలియచేయాలన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార మార్గాలను సమయానుసారంగా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. అనంతరం ప్రజల నుండి భూముల సంబంధిత సమస్యలు, ఇతర సమస్యలపై అభ్యర్థనలు స్వీకరించారు. ప్రజలు భూములు రిజిస్ట్రేషన్, పట్టాదారు పాసుపుస్తకాల జారీ, రీ సర్వే సంబంధిత సమస్యలు, పలు ఇతర సమస్యలను వివరించి పరిష్కారం కోసం విజ్ఞప్తి చేశారు. ప్రజల నుండి అభ్యర్థనలు స్వీకరించిన అధికారులు సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో రీ సర్వే డిప్యూటి తహశీల్దార్లు వెంకటేశ్వరప్రసాద్, మండల డిప్యూటి సర్వేయర్, ఐకెపి సర్వేయర్ శ్రీనివాసులు, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామసచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధులు కె.రామాంజనేయులు, టిడిపి నాయకులు తిమ్మరాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

03ATP04_03ATP04.qxd 04-01-2025 PM 10:48 Page 1



## క్రీడా మైదానాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెస్తా

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న క్రీడా మైదానాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెస్తానని, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శనివారం ఆమె విద్యార్థులతో కలిసి కళాశాల క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బోదన సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి క్రీడా మైదానంలో ఇతర పనులకు వాడుకుంటున్నారని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో తెలియజేస్తూ.. త్వరలోనే ఉన్నతాధికారులతో మాట్లాడి క్రీడా మైదానాన్ని అన్ని విధాలుగా తయారు చేసివిద్యార్థులకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. క్రీడలతోనే విద్యార్థులకు మానసిక ఉల్లాసమని, క్రీడా పోటీలలో ప్రతి విద్యార్థి పాల్గొనాలని ఆమె సూచించారు.

## ఎమ్మెల్యేచే..విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు నూతన సంవత్సరం మొదటి రోజున తనను కలవడానికి రావాలనుకున్న వారు ఫ్లవర్ బొకేలు, శాలువాలు, పూలహారాలు, కేకులు కాకుండా పిల్లలకు ఉపయోగపడే నోట్‌బుక్స్, పెన్నులు లాంటివి తీసుకురావాల్సిందిగా చేసిన విజ్ఞప్తి మేరకు అభిమానులు అందజేసిన నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ విద్యార్థులకు అందజేశారు. ఇలాంటి వినూత్న కార్యక్రమం ద్వారా పేద విద్యార్థులకు చేయూతనిచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహరాజు, హెచ్‌ఎం విజయలక్ష్మి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఆయకట్టు ఛైర్మన్లు బి.సత్యనారాయణ, చెంద్రాయుడు, కుళ్లాయప్ప, కాయల రమణయాదవ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎడిపిఎస్ఎ-2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త**

ఎడిపిఎస్ఎ సంఘ-2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ గోవింద్‌నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ క్రిష్టప్ప, సూపరింటెండెంట్లు ఆదినారాయణ, సరళకుమారి, లక్ష్మీనారాయణచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులకు కరస్పాండెంట్ మిత్రులకు ఎడిపిఎస్ఎ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు గంగాధర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, సంఘ వ్యవస్థాపక సభ్యులు, సిఆర్‌ఓ రవిచంద్రారెడ్డి, జిల్లా కోశాధికారి రామచంద్ర, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, గౌరవ సలహాదారులు రామాంజినేయులు, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, గుడిబండ చిత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంత రూరల్‌లో నెలాఖరుకల్లా అన్ని ట్యాక్స్‌లు వసూలు చేయాలి

**పంచాయితీ కార్యదర్శులకు తెలియజేసిన ఈఓఆర్‌డీ వెంకటనాయుడు**

**అనంతపురం రూరల్,జనవరి04ప్రభాతవార్త:**



ఈఓఆర్‌డీ వెంకటనాయుడు

అనంతపురం రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలో కార్యదర్శులు ఈ నెలాఖరుకల్లా అన్ని ట్యాక్స్‌లు వసూలు చేయాలని రూరల్ మండల ఈఓఆర్‌డీ వెంకటనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ మండలంలోని గ్రామాల్లో ఈ నెలాఖరుకల్లా ట్యాక్స్‌లు వందశాతం వసూలు చేయించాలని జిల్లా అధికారులు ఆదేశించడం జరిగిందని వారి ఆదేశాల మేరకు మండలంలోని కార్యదర్శులకు అందరికి నెలాఖరుకల్లా అన్ని ట్యాక్స్‌లు తప్పకుండా వంద శాతం వసూలు చేసి మండలాని ట్యాక్స్ వసూలులో జిల్లాలో మొదటీ స్థానంలో నిలపాలని తెలియజేశారు.మండలంలో 2023.2024 సంవత్సరానికి సంబందించి బకాయిలు రూ.1కోటీ 50 లక్షలు పెండింగ్ ఉన్నాయని ఈ పెండింగ్ ట్యాక్స్‌లు కార్యదర్శులు త్వరగా వసూలు చేయాలని అదే విధంగా 2024.2025 సంవత్సరం సంబందించి వాటర్,లైన్స్ ట్యాక్స్‌లు రూ.39 లక్షలు,వివిధ ట్యాక్స్‌లు సంబందించి ఈ సంవత్సరం మండలంలో మొత్తం ట్యాక్స్‌లు రూ.4 కోట్ల 38 లక్షలు ఉండగా అందులో రూ కోటీ వసూలు చేయడం జరిగిందని మిగిలిన ట్యాక్స్‌ల అమౌంట్ ప్రతి కార్యదర్శి త్వరగా వసూలు చేయాలన్నారు.

## ఐయోడిన్ ఉప్పును వాడండి ఆరోగ్యంగా ఉండండి

**శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త**

ఇన్స్‌ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ శింగనమల వారి ఆధ్వర్యంలో శనివారం మాత్ ఆశీర్వాద్ ప్రాజెక్టులో భాగంగా ఐటిసి వారి సహకారంతో జిల్లాలోని 40 గ్రామాల్లో ఐయోడిన్ లోపాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై సూక్ష్మ పోషకాలు శాఖాహారంపైన ఐజిడి దరగయ్య అధ్యక్షతన కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ స్టాఫ్ సుదర్శన్‌రెడ్డి, మహ్మద్ రహిన, పోతుల రమణమ్మలు హాజరయ్యారు. వీరి ఆధ్వర్యంలో సూక్ష్మపోషకాలు, శాఖ హారంపైన కళాజాత ద్వారా టీం లీడర్ తరిమెల రాజు, తిప్పయ్యస్వామి, బాలు, తిరుమల, సరోజాల బృందం ద్వారా మండల కేంద్రం తరిమెల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు భారతి, ప్రమీళ, ఏఎన్ఎం శైలజా, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




బహుమతులు అందిస్తున్న డీఈఓ ఎం.ప్రసాద్‌బాబు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త**

జిల్లా సైన్స్ సెంటర్, అనంతపురంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతపురం జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు, వ్యాసరచన, వకృత్వ, క్విజ్, గణితశాస్త్ర ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు విద్యార్థులను ప్రశంసిస్తూ గణితాన్ని ఇష్టపడి నేర్చుకోవాలని, గణిత శాస్త్రంలో పట్టు పెంచుకున్నవారు ఏ రంగంలో నైనా రాణించ గలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళ్శాశాల అధ్యాపకులు జిఎల్ఎన్ ప్రసాద్, డా.కిరణ్, డివైఈఓ శ్రీనివాసరావు, సైన్స్ సెంటర్ క్యూరేటర్ బాలమురళీకృష్ణ, సమగ్రశిక్ష ఎఎంఓ, చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్‌జిసి రీజనల్ కోఆర్డినేటర్ ఆనందభాస్కర్‌రెడ్డి, గణిత ఫోరం అధ్యక్ష, కార్యదర్శిలు వెంకటేషులు, శివప్రసాద్, జిల్లా గణిత ఫోరమ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నిర్ణేతలుగా విశ్రాంత డైట్ అధ్యాపకులు, హెచ్‌ఎం బసవరాజు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై శిక్షణ తరగతులు



కిశోరి వికాసం శిక్షణాలో మాట్లాడుతున్న సిడిపిఓ లలితమ్మ

**అనంతపురం రూరల్,జనవరి04ప్రభాతవార్త:**

బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి వాటీని నివారించాలని సిడిపిఓ లలితమ్మ పేర్కొన్నారు. శనివారం ఐసిడిఎస్ ప్రాంగణంలో సిడిపిఓ లలితమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ కోసం మహిళా పోలీసులకు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు,ఏఎన్ఎంలకు, హెచ్‌ఎంఎస్‌లకు, అంగన్‌వాడి సూపర్ వైజరులకు కిశోరి వికాసం శిక్షణా తరగుతులు నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లలితమ్మ మాట్లాడుతూ సమాజంలో 11 నుంచి 18 సంవత్సరాల పిల్లలలో ఆరోగ్య, మానసిక సమస్యలు, అదే విధంగా ఆత్మహత్యలు, మాదక ద్రవ్యాలు వినియోగం వలన కష్టాలు, గర్భప్రావాలు, లింగవివక్షత,బాల్యవివాహాలు సమస్యలు,బాలికలు అక్రమ రవాణా,బాల కార్మిక వ్యవస్థ విషయాలపై ప్రతి ఒక్క బాలికలకు అవగాహణ కల్పించాలన్నారు. వీటీపై 11 నుంచి 18 సంవత్సరాల కిశోర బాలికలకు విడీయో రూపంలో చూపించి వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. బాల్య వివాహలు,బాలికల అక్రమ రవాణ,లింగ వివక్షత ను అరికట్టాడానికి అందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులకు,వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు,ఏఎన్ఎంలకు,హెచ్‌ఎంఎస్‌లకు,అంగన్‌వాడి సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

చెన్నంపల్లి గ్రామస్తులు



విలేకర్ల సమావేశంలో మాట్లడుతున్న చెన్నంపల్లి గ్రామస్తులు

**బుక్కరాయసముద్రం జనవరి 4 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలోని గ్రామ ఖంఠం(ప్రభుత్వభూమి) స్థలాలను కాపాడాలని చెన్నంపల్లి గ్రామస్తులు ప్రభుత్వ అదికారులను కోరుచున్నారు.శనివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ చెన్నంపల్లి గ్రామస్తులైన భీమిరెడ్డిగారి మల్లికార్జునరెడ్డి,భాస్కర్‌రెడ్డి,పెద్దన్న,మహేశ్వరరెడ్డి, రామాంజినేయులు,నాగరాజు మాట్లడుతు చెన్నంపల్లి గ్రామ ఖంఠం సర్వేనంబర్ 186-1,186-2లో 15.ఎకరాల 34 సెంట్లు భూమి ఉంది.ఈ భూమికి సంబందించి ఇదేగ్రామానికి చెందిన వేణుగోపాల్‌రెడ్డి తప్పుడు సర్వేనంబర్ 186=3 లెటర్ పుట్టించి గత ప్రభుత్వంలో పనిచేసిన అదికారులతో ఆ భూమికి సంబందిచి తప్పుడు ఆదారాలు పుట్టించి 2 ఆగస్టు 2024న రిజిస్టేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు.ఈ విషయం పై సంబందిత అదికారులకు ఫిర్యాదుచేసినా అదికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ మద్య జరిగిన రెవెన్యూ సదస్సులో అదికారులకు ఫిర్యాదుచేసినాం,దీనితోపాటు పంచాయితీ బోరును స్వంతంచేసుకొని వాడుచున్నారు.ఇది 2011 సంవత్సరంలో గ్రామానికి సంబందించి తాగునీటి సమస్య పరిష్కరానికి బోరువేస్తే ఇప్పుడు అందులో నీరు రావడంలేదని గోడకట్టి మూసివేసి వాటిని స్వంతంగా ఉపయోగించు కుంటున్నారు. బోరుకు సంబందించి సమాచార హక్కచట్టంద్వారా ఎంపీడిఓ ఆఫీసునుండి పూర్తి వివరాలు తీసుకోవడం జరిగిందన్నారు.ఇప్పటికైయిన అదికారులు చొరవ చూపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుచున్నారు.

## ఉపాధి హామీ పనుల్లో అవినీతిని ఆపండి

**నార్పల,జనవరి 04. ప్రభాతవార్త**

నార్పల మండలంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో జనసేన పార్టీ నాయకులు పాల్గొని, ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై మండిపడ్డారు.జనసేన మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్ సుప్రియ,ఈవోఆర్డీ శైలజారాణి,గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్యామల గార్లకు వినతిపత్రం అందజేశారు. అక్రమాలపై జనసేన నాయకులు మాట్లాడుతూ,ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు,అవినీతి జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.సిబ్బంది అండదండలతోనే అవినీతి జరుగుతోందని,పథకం ప్రభుత్వం ఆశించిన విధంగా ప్రజలకు సేవ చేయకుండా ప్రభుత్వ నిధులను వృధా చేస్తున్నారని ఆరోపించారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం,పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, కానీ ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రభుత్వ ఆశయానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు."లక్షలాది రూపాయలు ప్రభుత్వ ధనం వృధా అవుతుండటంపై ప్రజలు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. జనసేన పార్టీ దీనిపై ప్రత్యేక దృష్టితో పరిశీలన జరుపుతోందన్నారు.ఇకనైనా అవినీతిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నాం" అని జనసేన నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ,నాయకులు తుపాకుల భాస్కర్,పొన్న తోట రామయ్య,శ్రీధర్ బాబు, కుళ్లాయప్ప,నరేంద్రస్వామి తదితర జనసైనికులు పాల్గొన్నారు."ఉపాధి హామీ పథకం పనులలో అవినీతిపై ప్రజలు శబ్దం వినిపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అవినీతిని ఆపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాపా ధనుంజయ

**అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 4 ప్రభాత వార్త**

తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, తెలుగు మా అసోసియేషన్ (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ గా నగరానికి చెందిన రాప ధనుంజయ ని నియమించినట్లుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూతి వెంకట్ రెడ్డి, కార్యదర్శి, డా జయ కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 తేదిన విశాఖపట్నం లో జరిగే మెగా ఈవెంట్ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ , ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర వాణిజ్య మండలి సంయుక్తముగా నిర్వహించే కార్యక్రమంలో నియామక పత్రాలు ఇస్తామని వారు తెలిపారు

## ఘనంగా బ్రెయిలీ జయంతి వేడుకలు



అందులకు పరికరాలను అందిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త**

నగరంలోని రెవెన్యూ కళ్యాణ మండపంలో జాతీయ అందుల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం లూయీస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. లూయీస్ బ్రెయిలీ ఆదర్శాలను అనుసరిస్తూ, అందుల ప్రతిభకు పదును పెట్టే విధంగా మేము ఎల్లప్పుడూ తోడ్పాటుగా ఉంటామన్నారు. అనంతరం అంధులకు పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, అందుల అసోషియేషన్ లీడర్స్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై వినతిపత్రం సమర్పణ



నార్పల గ్రామసభలో సిపిఐ నాయకుల వినతిపత్రం

**నార్పల,జనవరి 04 ప్రభాతవార్త**

నార్పల గ్రామసభలో సిపిఐ నాయకులు పంచాయతీ సెక్రటరీ శ్యామల గారికి వినతిపత్రం అందించారు. సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ, నార్పల మేజర్ పంచాయతీ సిపిఐ కాలనీలో సిసి రోడ్లు, వీధిలైట్లు,తాగునీటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీటికి వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. వారు విన్నవించిన ప్రధాన డిమాండ్లు గా సిసి రోడ్లు, నార్పల సిపిఐ కాలనీ,చైతన్య కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం,వీధిలైట్లు ఏర్పాటు చేయడం ద్వారా రాత్రి వేళల్లో ప్రజల భద్రతను పెంచడం.నార్పలలో గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం.నార్పల గర్ల్స్ హైస్కూల్,బాయ్స్ హైస్కూల్, కూతలేరు వంక ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుపై చర్యలు తీసుకోవడం. మహాత్మా గాంధీ పూలే స్కూల్ దగ్గర సిసి రోడ్ల నిర్మాణం కూడా ఈ వినతిపత్రంలో పొందుపరచామన్నారు.గ్రామ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడంలో పంచాయతీ సెక్రటరీ శ్యామల వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చాపల రామంజి, నారాయణప్ప,అల్తాఫ్, తిమ్మిరాజు,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేసిన సిడిపిఓ



అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలిస్తున్న సిడిపిఓ శ్రీదేవి

**కూడేరు, జనవరి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలో ఉన్న కూడేరు, అంతరగంగ గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను శనివారం ఆకస్మికంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లల హాజరు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి నెల 5వ తారీఖు జరిగే ఎడ్యుకేషన్ చైల్డ్ ఎర్లీ డే సందర్భంగా, పిల్లలకు పాటలు, ఆటల పోటీలు, నంబరింగ్ ఆటలు నిర్వహించామని తెలిపారు. ఆటల్లో గెలిచిన పిల్లలకు బహుమతులు ఇచ్చి అని స్వీట్‌లు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కుమారి, లక్ష్మిదేవి, ఆయాలు పాల్గొన్నారు.

## రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి




వాహనాల తనికీ చేపడుతున్న పోలీసులు

**కూడేరు, జనవరి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బళ్లారి అనంతపురం జాతీయ రహదారిపై కూడేరు సిఐ రాజు శనివారం వాహనాలు వాహనాల తనికీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ రాజు వాహనదారులతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలకు సంబంధించి ఆర్‌సిలు లేకుండా వాహనాలలో తిరగరాదన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్‌లకు దూరంగా వాహనాలలో ప్రయాణించాలని, ఓవర్‌లోడ్‌తో ఆటోలలో ప్రయాణి కులను తరలించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫ్యారం ధరిం చాలని, పరిమితమైన సీట్లతో ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానానికి చేర్చాల్సిన బాధ్యత ఎ ంతైనా ఉందని ఆటో డ్రైవర్లకు పలు సూచనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శివశంకర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ ప్లే ప్రీ స్కూల్ యాక్టివిటీకి కల్లూరు అంగన్‌వాడీ కేంద్రం ఎంపిక

- ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ



విద్యార్థులకు బోధన చేస్తున్న దృశ్యం

**శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త**

ఐసిడిఎస్ శింగనమల ప్రాజెక్టు పరిధిలో 198 అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రతి కేంద్రంలోనూ ఈసిసి ఈడే జరిపి పిల్లల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ప్రతి నెలా 4 లేదా 5 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ తెలిపారు. అందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్ర పరిధజలోని డిపార్ట్‌మెంట్ ప్రీ స్కూల్ కిట్, బుక్స్, కథల పుస్తకాలు వీటన్నింటితోపాటు పిల్లలకు ఆటపాటల విద్యను నేర్పించి అవి ఎలా ఉపయోగపడుతున్నాయని సిబ్బంది వారికి ప్రాథమిక విద్య ఎలా నేర్పుతున్నామన్న విషయాలు పేరెంట్స్‌కు తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం వాట్సాప్ ద్వారా వచ్చే ప్రథమ, రిమోట్ లెర్నింగ్ మెసేజెస్ వీడియోస్ ద్వారా పిల్లలకి ప్రీ స్కూల్ విద్య నేర్పించడం జరుగుతుంది. అందులో భాగంగా శనివారం గార్లదిన్నె మండలం కల్లూరు-6 కేంద్రంలో పిల్లల చేత చేయించిన రోడ్‌లే ప్రీ స్కూల్ యాక్టివిటీ ప్రథమ వీడియో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లడం గర్వకారణంగా ఉందని, ఈ అవకాశం ఇచ్చినటువంటి శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ డైరెక్టర్‌కు, ప్రాజెక్టు డైరెక్టర్ శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన కలెక్టర్



పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ ,నాయకులు, ఉపాధ్యాయులు

**నార్పల,జనవరి 04 ప్రభాతవార్త**

నార్పల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ ఎంపీటీసీ ఆకుల ఆంజనేయులు,ఆకుల విజయ్ కుమార్ (బాబు) లు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆకుల బాబు మాట్లాడుతూ,"విద్యార్థుల ఆరోగ్యమే బలమైన సమాజానికి పునాది.ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన డొక్కా సీతమ్మ పథకం, విద్యార్థుల ఆరోగ్యానికి తోడ్పడుతుందని" అన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి చొరవతో ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టబడినట్లు ఆయన తెలిపారు."నార్పల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి,వారి ఆలోచనలను తెలుసుకోవడం మాకు గొప్ప అనుభవం" అని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,ఆకుల ఆంజనేయులు,ఆకుల బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ఛైర్మన్,విద్యార్థులు, ఉపాధ్యాయులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవితానికి నాంది పలుకుతారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## కెకె కాలనీలో పారిశుద్ద సమస్య తలేతకుండా చర్యలు

**కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్I పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా**



పారిశుద్ద్య సమస్యలపై కార్మికులను అడిగి తెలుసుకుంటున్న గ్రేడ్I పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా.

**అనంతపురం రూరల్,జనవరి04ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని వీధులు ప్రతి రోజు శుభ్రం చేస్తు పంచాయితీలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పారిశుద్ద సమస్యలు తలేతకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా తెలియజేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత పంచాయితీలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం కెకెకాలనీ పంచాయితీలోని పలు వీధులో ఆయన పర్యటంచి డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు పంచాయితీలో ప్రతి రోజు డ్రైనేజీ కాలువలు,వీధులను కార్మికులతో శుభ్రం చేయించి కాలువలపై బ్లీచింగ్ పౌడర్‌ను వేయించి, పరిసరాలను పరిశుభ్రం ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త చంద్రమౌళి, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐకు శుభాకాంక్షలు తెలిపిన అంగన్‌వాడీ సిబ్బంది

**కూడేరు, జనవరి 4 ప్రభాతవార్త**



సిఐకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పలు గ్రామాల అంగన్‌వాడీ సిబ్బంది శనివారం సిఐ రాజుని మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శ్యామల, ఈ భూలక్ష్మి, జె.రామాంజినమ్మ, బి.పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## ఖిద్మత్ సొసైటీ ఆధ్వర్యంలో వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మేయర్ మహమ్మద్‌వసీం

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 4 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని ఖిద్మత్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం 5 కోట్ల వడ్డీ రహిత రుణాలు, 1000 అకౌంట్లు పూర్తయిన సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నగరమేయర్ మహమ్మద్‌వసీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ రిజ్వాన్, కార్పోరేటర్ సైఫుల్లాబేగ్, ఉలమాలు, ఖిద్మత్ సొసైటీ ప్రెసిడెంట్ యాసిర్ అహ్మద్ హాజరయ్యారు. ఖిద్మత్ సొసైటీలో పురోగతి సాధించిన సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందచేసి కేక్‌ను కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం నగరంలో వడ్డీ రహిత రుణాలను అందచేస్తూ ఐదు కోట్ల టర్నోవర్ సాధించి, వెయ్యి అకౌంట్లను నడుపుతూ పేద మధ్య తరగతి వారికి వడ్డీ నుండి విముక్తి చేసి వారి యొక్క ఆర్థిక ఇబ్బందులను తొలగించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఇలాగే సొసైటీ మరింత ముందుకు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, సొసైటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులపై దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలి

**అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త**

దళితులపై అతి దారుణంగా దావవడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు. శనివారం నంగంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నింధితులకు కఠినంగా శిక్షించాలని నిరసన తెలిపారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం తడుకు పేట గ్రామ దళితులపై మూకుమ్మడిగా జరిగిన దాడిని పూర్తిగా ఖండిస్తున్నామని బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఓబులేసు, సమతా సైనిక జిల్లా అధ్యక్షులు సుగుమంచి శ్రీనివాసులు, జేఏసి నాయకులు దౌనతిమ్మప్ప, రామకృష్ణ, వెంకటేష్, నారాయణస్వామి, ఈశ్వరయ్య, బాబు, గోపాల్, రాము, కేశవ తదితరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 04-01-2025 PM 10:56 Page 1



## హైందవ శంఖారావసభకు తరలి వెళ్లిన హిందువులు
### - వీడ్కోలు పలికిన మంత్రి సవిత



**పెనుకొండ జనవరి 4 ప్రభాతవార్త**
విజయవాడలో ఆదివారం జరగనున్న హైందవ శంఖారావ సభకు పట్టణంలో నుండి పెద్ద ఎత్తున హిందువుల తరలి వెళ్లారు. రాష్ట్ర మంత్రి సవిత శనివారం రైల్వే స్టేషన్ కు వెళ్లి వారికి వీడ్కోలు పలికారు దేశంలోని దేవాలయాల పరిరక్షణ హిందూ పరిరక్షణ కోసం విజయవాడలో లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహించడం జరగనుంది.

హైందవ శంఖారావ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సవిత

## యువతకు ఉపాధే లక్ష్యంగా ముఖ్యమంత్రి విజన్
### - విద్యార్థులకు సూచించిన ప్రభుత్వ విప్ కాలవ



మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం, జనవరి 04 ప్రభాతవార్త:**
యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచిస్తున్నట్లు ఆదిశగా అమలుచేసేందుకు పకడ్బందిగా ప్రణాళికలు సిద్ధంచేసినట్లు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో చక్కటి నైపుణ్యం పెంపొందుకుని అత్యుత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉపాధి అవకాశాలు చూపెట్టే బాధ్యత ప్రభుత్వం తీసుకొంటుందని ఆయన అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం విద్యార్థుల ఆకలి తీర్చడమొక్కటే ప్రభుత్వ లక్ష్యం కాదని, నాణ్యమైన పౌష్టికాహారం అందించడంపై దృష్టి పెట్టామన్నారు. విద్యార్థులకు ఏ విధమైన ఆహారం అందిస్తే దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తుందో అలాంటిఆహారాన్ని మెనూలోచేర్చడం జరిగిందన్నారు. అన్నం పెట్టడమే జీవిత ఆశయంగా డొక్కా సీతమ్మ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. త్యాగశీలి సీతమ్మ పేరు మధ్యాహ్న భోజనానికి పెట్టడం ఎంతో ఆనందానిస్తోందన్నారు. ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి చంద్రబాబు, లోకేష్‌బాబు విద్యార్థుల భోజనంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. డిగ్రీ చేరాక చదువు పోటీ వాతావరణంతో వత్తిడి పేరుగుతుందని, మిత్రులతో గడపటానికి సమయం ఉండకపోవచ్చిన అభిప్రాయపడ్డారు. వ్యక్తిగతక్రమశిక్షణ లేకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. సోషియల్ మీడియా, సెల్‌ఫోన్, టీవి, ఇంటర్ నెట్ లాంటి అత్యాధునిక సౌకర్యాలు విజ్ఞానాన్ని పెంపొందించుకోటా నికి ఉపయోగించుకోవాలని సూచించారు. మిమ్మల్ని మీరు పోటీ పరీక్షల్లో నెగ్గేలా తర్ఫీదు పొందగలిగితే ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో నూతనంగా నిర్మించిన సరస్వతి కళావేదికను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ పొరాళ్ల శిల్ప, ఎంఈఓ నాగమణి, కళాశాల అధ్యాపకులు, తెదేపా పట్టణాద్యక్షుడు రాజు, పొరాళ్ల పురుషోత్తం, వెంకటేవులు, విద్యార్థులు, టిడిపి నాయకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖరావం బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 04 ప్రభాతవార్త:**
నేడు విజయవాడలో నిర్వహిస్తున్న హిందూ హైందవ సంఖరావం భారీ భహిరంగ సభకు కళ్యాణదుర్గం నుండి బస్సులు వెళుతున్న సందర్బంగా రెండు బస్సులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. జాగ్రత్తగా వెళ్ళిరావాలని వారికి సూచించారు. విజయవాడకు వెళ్లే రెండు బస్సుల అద్దెల ఖర్చుల కింద హైందవ సభ్యులకు కొంత నగదు కూడా ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

హైందవ శంఖరావం బహిరంగ సభ యాత్ర బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే



## స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకులకు కేటాయించిన రుణాలు మంజూరు చేయాలి
### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 4 ప్రభాతవార్త**
బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 పరిధిలో ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకులకు కేటాయించిన రుణాల మంజూరు లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా బ్యాక్వర్డ్ క్లాసెస్ సర్వీస్ కో ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బిసి యాక్షన్‌ప్లాన్ 2024-25 కింద ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిసి యాక్షన్ ప్లాన్ 2024-25 పరిధిలో ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం కింద జిల్లాకు 1,728 యూనిట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లాలో 13 బ్యాంకుల పరిధిలో యూనిట్‌ల కింద అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 2 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ కలిగినవి 1,228 యూనిట్లు, 2 నుండి 3 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ కలిగినవి 368 యూనిట్లు, 3 లక్షల నుండి 5 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ కలిగిన యూనిట్లు 132 జిల్లాకు మంజూరు కావడం జరిగిందన్నారు. ఆయా బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలను చిత్తశుద్ధితో పనిచేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 నుండి 16వతేదీ వరకు ఆన్‌లైన్‌లో సైట్ ఓపెన్ కావడం జరుగుతుందని మీ సేవా, సచివాలయంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈబిసి నిరుద్యోగ యువకులకు జనరిక్ మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం జరుగుతోందని, యూనిట్ కాస్ట్ 8 లక్షల రూపాయలు వుండగా సబ్సిడీ 4 లక్షల రూపాయలు, బ్యాంకు రుణం 4 లక్షలు రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాకు 72 జనరిక్ మెడికల్ షాపులు మంజూరు కావడం జరిగిందని అర్హత కలిగిన బిసి, ఈబిసి నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరిక్ మెడికల్ షాపులపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఎల్‌డిఎం నర్సింగరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఫిషరీస్ టిడిపి శ్రీనివాస్‌నాయక్, డిసిసిబి సిఇఒ సురేఖరాణి, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ విద్యార్థి ఆకలితో ఇబ్బందిపడకూదనే మధ్యాహ్న భోజనం ఏర్పాటు...

**మొదటిపేజీ తరువాయి...** ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ మారుమూల ప్రాంత నుండి ఉదయాన్నే కళాశాలకు వస్తారుకాబట్టి బోజనం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని నాదృష్టికి వచ్చిందన్నారు. అదే విషయాన్ని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని, నేడు అది సాకారమై డొక్క సీతమ్మ పేరుతో మధ్యాహ్నబోజనం అమలు తల్లికి వందనం ఎంతమంది విద్యార్థులు ఒకే ఇంట్లో ఉన్నా ఇచ్చేందుకు అందుకు పేరు కూడా మార్చి జూన్‌లో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు అధికారులు ఎక్కడా పనులు ఆగిపోయే నివేదికలు అడిగితే ఇవ్వలేదంటే ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఏఏ సమస్యలు ఉన్నాయో నివేదికలు ఇవ్వాలని, వాటిని సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కళాశాలలో టాయిలెట్స్ ఎందుకు వాడకుండా ఉన్నారో చెబితే, లేదా తక్కువ ఉన్నాయి అంటే వాటిని నిర్మించే బాధ్యత తీసుకుంటామన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకొనే విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూసుకోవాలన్నారు. మహాత్మాజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని, త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యుత్‌చార్జీల పెంపు అంటూ వంద మందితో వైసీపీ నాయకులు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వారి పాలనలోనే విద్యుత్ చార్జీల భారమని, రాబోయే రోజుల్లో అన్ని రకాలుగా అభివృద్ధిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.

విద్యార్థి చరణ్‌తేజ్ తనకు ఉన్నత చదువు చదవాలని ఉందని, అయితే తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం, తల్లి వికలాంగురాలు కావడం, వచ్చే ఫించన్‌తోనే కుటుంబంను నెట్టుకు వస్తున్నామని, తన చదువుకు సహకరించాలని కోరగా తప్పకుండా వచ్చే అకాడమి కియర్ నుండి విద్యార్థి చదువు మొత్తం తామే భరిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కళాశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్‌ఓ ప్లాంట్లు, కంప్యూటర్ శిక్షణ కోసం కంప్యూటర్లు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే ప్రభుత్వం నాణ్యమైన భోజన పథకం
### - క్రమశిక్షణతో కూడిన అలవాట్లను అలవర్చుకోవాలి
### - విలువలతో కూడిన విద్యాభ్యాసం చేసినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరతారు మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథి.





కళాశాలలో విద్యార్థులను గురించి మాట్లాడుతున్న మంత్రి సవిత ఎంపీ బి కే పార్థసారథి.

**రొద్దం జనవరి 4 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత పార్లమెంటు సభ్యుడు బి.కె పార్థసారథి హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి సవిత ఎంపీ బికే పార్థసారధిలో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సుదూర ప్రాంత విద్యార్థులకు ఈపథకం ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు ఆధునిక టెక్నాలజీతో మొబైల్ ను అవసరం మేరకే వినియోగించాలి ఇంటర్మీడియట్ దశలో విద్యార్థులు గుట్కా పాన్ మద్యం డ్రగ్స్ తదితర వాటికి దూరంగా ఉండే మంచి విలువలతో కూడిన విద్యాభ్యాసం చేయాలన్నారు రాష్ట్రంలోని 475 కాలేజీలో లక్ష 48 వేల మంది విద్యార్థులకు మంత్రి లోకేష్ చొరవతో ఈరోజున ఈపథకానికి రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారంచుట్టామని కాలేజీలో లెక్చరర్లు చెప్పే పాఠాలను శ్రద్ధగా చదువుకొని కన్న తల్లిదండ్రులకు గురువులకు మీ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మంత్రి సవిత విద్యార్థులకు గత ఏడాదికంటే ఈ ఏడాది ఎక్కువ మార్కులు తెచ్చినవిద్యార్థికి 50వేలరూపాయలు బహుమతి అందజేస్తానన్నారు అనంతరం మంత్రి సవిత ఎంపీ బీకే పార్థసారథి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది కాలేజీకి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికితీసుకొని వస్తే మేము వాటిని తీర్చడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు సిఐ రాఘవన్ రుద్దం సిబ్బంది అధికారులు ప్రజాప్రతినిధులు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనాలు వడ్డిస్తున్న మంత్రి సవిత ఎంపీ బీకే పార్థసారథి



## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎంపి



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఎంపి

**అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త**
నగరంలో సప్తగిరి సర్కిల్‌లో ఉన్న కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, న్యూటౌన్ బాయ్స్ జూనియర్ కళాశాల, వృత్తి విద్య జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల శారీర, మానసిక అభివృద్ధికి నాణ్యమైన ఆహారం ఎంతో ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా మరోమారు నిరూపించిందన్నారు. మనం తీసుకునే చిన్నచిన్న మార్పులే పెద్ద పెద్ద విజయాలకు దారి తీస్తాయన్నారు. ఈ పథకం ద్వారా విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండి, తమ చదువులపై పూర్తిగా దృష్టి పెట్టగలుగుతారని విశ్వసిసు _న్నామన్నారు. అనంతరం ఎంపి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు వడ్డిస్తూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ స్వరూప, అనంతపురం డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు, సహాయ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర దేవస్థానంలో విశేష పూజలు



**అమడగూరు జనవరి 4 ప్రభాతవార్త**
అమడగూరు మండలంలోని జౌకులకొత్తపల్లి గామ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర దేవస్థానంలో ఈరోజు విశేష పూజలతో పాటు ప్రత్యేక భజన కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ పాలకుర్తి రఘురామ శర్మ ఆధ్వర్యంలో భజనలు, భక్తి పాటల నిర్వహణ జరిగింది. ఈ సంద్భంగా ఆలయ చైర్మన్ శ్రీ లక్ష్మీపతి రావు మాట్లాడుతూ 300 సంవత్సరాల ముందు తమ పూర్వీకులు నిర్మించిన ఈఆలయానికి తమకుటుంబీకుల నిర్వహణ ఉంటున్నప్పటికీ గ్రామస్తులసహకారం అందుతూనేవుందని తెలిపారు. ఈ ఆలయంలో ముక్కోటి ఏకాదశి, ఉగాది, వినాయకచితి మరియూ దసరా పండుగలు ప్రత్యేకంగా జరుగుతున్నాయి. ఈ పండుగలకు దూరప్రాంతాల్లో వుంటున్న గ్రామస్తుల కుటుంబీకులే కాకుండా జిల్లా వ్యాప్తంగా వేలసంఖ్యలో భక్తులు పాల్గొంటారు. గతమూడు దశబ్దాలుగా గ్రామం లోని ఔత్సాహికులు ప్రతి శనివారం మరియూ విశేష రోజులలో భజనలు నిర్వహిస్తున్నారని చెప్పారు. వీరి భజనలలోని ప్రత్యేకతను గుర్తించి ఇతర గ్రామాల వారు, ఇతరజిల్లాల వారుకూడా ఈ బృందాన్ని తమ కార్యక్రమాలకీ పిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుధాకర్, శ్రీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాటి అనంత కృషి ఫలితం.. నేడు జిల్లాకు కృష్ణ జలాలు



**మొదటిపేజీ తరువాయి...** అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా నామకరణం చేశారు. అనంత వెంకటరెడ్డి రాజకీయ వారసునిగానే కాకుండా తండ్రి విలువలను కూడా వారసత్వంగా తీసుకుంటూ తనయులు అనంత వెంకటరామిరెడ్డి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ పలు పర్యయాలు పార్లమెంట్ సభ్యునిగా, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా పనిచేసి తండ్రిలా జిల్లా అభివృద్దిలోతనదైన ముద్ర వేసుకున్నారు. అనంత వెంకటరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుటనున్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రోటరీ పురం వద్ద ఉన్న ఘాట్ వద్ద నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ఆయన తనయులైన అనంత వెంకటరామిరెడ్డి, అనంత సుబ్బారెడ్డి, అనంత చంద్రారెడ్డిలు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున అనంత కుటుంబీకులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, పార్టీలకు అతీతంగా ప్రజలు హాజరు కానుండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లను వారు చేపడుతున్నారు.

## చేనేత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా...!
### - కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ - రాజకీయ రంగంలో చేనేతలు ఎంతో ఎదగాలి!





చేనేత సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న నాయకులు..., చేనేతల ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

**ధర్మవరం రూరల్ జనవరి 4 ప్రభాతవార్త**
చేనేతలు అందరూ రాజకీయం గా ఎదగాలి వృత్తి కి తగిన పేరు తీసుకురావాలని కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. తనను ధర్మవరం లో చేనేత కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలోఘనంగా సన్మానం చేయడంపట్ల ఆయన తన కులభాందవ్వులదరికీ కృతజ్ఞతలు తెలిపారు. కదిరిఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఘన సన్మాన కార్యక్రమంలో ఇంకా పలువురు చేనేత లు పాల్గొన్నారు. వారిలో శ్రీ మతి ఎస్. జయశ్రీ, బండారు ఆనంద్‌గుండాపుల్లయ్య, పల్లెంకృష్ణ, గడ్డంశ్రీ నివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఇదేసభలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసంఘం ఆధ్వర్యంలో చేనేతసమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడమైనది.

చేనేత సమస్యలను శాసనసభలోను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు గారి దృష్టికి తీసుకువెళ్లి చేనేత పరిశ్రమ పరిరక్షణకు సహకరించాలని కోరడమైనది, ప్రధానంగా చేనేత సమస్యలైనా బడ్జెట్లో నిధులు కేటాయింపు నేతన్న నేస్తం అమలు చేయాలని 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును వెంటనే అమలు చేయాలని చేనేతలకు ఒక లక్ష రూపాయలు రుణం ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులైన చేనేతలందరికీ పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని తదితర సమస్యలన్నిటిని చేనేత వర్గానికి సంబంధించిన శాసనసభ్యులుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చేనేత పరిశ్రమ పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడమైనది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడగ వెంకట్ నారాయణ జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి జిల్లా అధ్యక్షులు పోలా లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు చెన్నంపల్లి శ్రీనివాసులు విజయభాస్కర్, గట్టు గంగాధర్, నీలూరి గణేష్, పోలా గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

## తాను రాజకీయంగా ఉన్నత స్థానానికి ఎదగడానికి ఎస్ఎస్‌బిఎన్ కళాశాల అధ్యాపకుడిగా పనిచేయడం వల్లనే
### - మళ్లీ జన్మంటూ ఉంటే ఉపాధ్యాయుడుగానే పుట్టాలని దేవున్ని కోరుకుంటా..
### - ఎస్ఎస్‌బిఎన్ కళాశాల పూర్వ విద్యార్థులు, పూర్వచార్యుల సమ్మేళన సమావేశంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వెల్లడి - నా రాజకీయ గురువు మా మామగారే - అందుకు ఎంతో గర్వపడుతున్నా..
### - పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





పల్లె రఘునాథరెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు

**అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ విద్యా సంస్థల పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు ఆత్మీయ సమావేశానికి శనివారం ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి హాజరయ్యారు. కళాశాలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు వీరికి కళాశాల విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికారు. ఎస్ఎస్‌బిఎన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో పరుచూరి రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన పూర్వ విద్యార్థులు, పూర్వాచార్యుల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి హాజరైన సందర్భంగా మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. 1977 నవంబర్‌లో ఈ కళాశాలలో లెక్చరర్‌గా పని చేశానని పేర్కొన్నారు. సుమారు 22 సంవత్సరాలు ఈ కళాశాలలో విద్యార్థుల విద్య అభివృద్ధికి పాటుపడినట్లు తెలిపారు. అక్కడి నుంచి రాజకీయ రంగంలో 26 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్‌గా ప్రభుత్వ చీఫ్ విప్‌గా మంత్రిగా పని చేశానని గుర్తు చేశారు. వీటన్నింటి కంటే ఈ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేసిన అనుభవమే తాను రాజకీయ రంగంలో ఉన్నతస్థానానికి ఎదగడానికి కారణమన్నారు. ఇక్కడ పని చేసే అవకాశం వచ్చిన అధ్యాపకులకు ఇక్కడ చదివిన విద్యార్థులు ఎంతో అదృష్టం అన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో గురువులకు అత్యంత కీలకమైన గౌరవప్రదమైన స్థానం ఉందని తెలిపారు. తాను ఇంతటి మంచి ప్రతిష్ట కలిగిన ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో చదువుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పుట్టి పెరిగిన కేరళలో తన విద్యాభ్యాసం సాగిందన్నారు. మా మామ డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి ఈ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. పల్లె రఘునాథ రెడ్డి విద్యాపరంగా తనకు చదువు చెప్పలేకపోయినా రాజకీయ రంగంలో తనకు గురువుగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తాను అనుకోకుండా రాజకీయ రంగంలో అడుగు పెట్టి పుట్టపర్తి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నానన్నారు. అంటే అందుకు కారణం మాజీ మంత్రి, డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ మాజీ ఐసిఎస్ యాసిన్, ఎస్ఆర్.నాగభూషణం రమేష్‌బాబు, కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రాజు, రామ్మోహన్, పూర్వ విద్యార్థులు రమేష్‌బాబు చంద్రశేఖర్ గుర్తు పద్మనాభరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హిమకర్ భాగ్యలక్ష్మి, హరి కిషోర్‌రెడ్డి ముత్యాల రెడ్డి, తాళంకి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం జిల్లాకు వరం

**మొదటిపేజీ తరువాయి...** నసనకోట ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులుగా ఉన్న కొండన్న ముత్యాలమ్మ ఆలయ కమిటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారని వాటిని కూడా కొనసాగిస్తామన్నారు. ఇలాంటి ప్రాంతంలో ఇప్పుడు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 కళాశాలల్లో 1.48 లక్షల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కోసం ప్రభుత్వం ఈ సంవత్సరం 28 కోట్లు ఖర్చు చేస్తోందని, వచ్చే ఏడాది 86 కోట్లు ఖర్చు చేస్తారన్నారు. ఆర్.కొత్తపల్లి గ్రామానికి చ ఎందిన ముప్పాళ్ల పరమేష్ 2 కంప్యూటర్లు, కలికివాండ్లపల్లి సంజీవరెడ్డి 50వేలు, రామగిరి మండల కేంద్రానికి చెందిన ఆంజినేయులు 50వేలు, పేపర్ శీనా 25వేలు, గుర్రం శీనా 15వేలు, అక్కులప్ప 10వేలు, పూజారి ప్రతాప్ 5 వేలు ప్రకటించడంతోపాటు మాజీ సర్పంచు శ్రీనివాసులు, కళాశాల ఆవరణంలో డయాస్ నిర్మాణానికి అంగీకరించారు. ఆర్థిక సహాయం ప్రకటించిన దాతలను ఎమ్మెల్యే సునీత అభినందిస్తూ వీరిని స్పూర్తిగా తీసుకొని మరికొంత మంది దాతలు ముందుకు వచ్చి మన ప్రాంతంలో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని పిలుపునిచ్చారు.